


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి




సిద్దిపేట


బుధవారం 19 ఫిబ్రవరి 2025


# తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో
# ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐసీసీ జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జెడ్పి సీ.ఈ.ఓ జానకిరెడ్డి , అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న



దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లాలో వేసవి తాగునీటి ఎద్దడి సమస్యను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. తాగునీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే అనేక చర్యలు అమలులో ఉన్నాయని, మరింత సమర్థంగా అమలు చేయడానికి ప్రత్యేక డ్రైవ్ను ఫిబ్రవరి 1 నుండి 10వ తేదీ వరకు నిర్వహించామని తెలిపారు. జహీరాబాద్, నారాయణఖేడ్ వంటి ఏరియాలలో ముఖ్యంగా వేసవి ప్రారంభమయ్యే దశలోనే తాగునీటి కొరత ఎదురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు .నీటి ఎద్దడి ఎదుర్కొనే గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా, మోటార్లు, పైప్లైన్లు, హ్యాండ్పంపుల మరమ్మతులు చేపట్టడం, గ్రామాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరిచే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు సింగూరు ప్రాజెక్టు జలాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం తాగునీటి సరఫరా కోసం సింగూరు జలాలు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు నీటి కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల కంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకం

**: మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ , కామారెడ్డి టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బి. మహేష్ దత్ ఏక్కా, ఐఏఎస్,జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు**





- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు, అభ్యర్థులు ఉన్నత విద్యావంతులు.
- అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు నిబంధనలపై అవగాహన కలిగి ఉంటారు.
- ఎన్నికల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి.
- ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.
- ఎమ్మెల్సీ ఎన్నికలను అధికారులు సిబ్బంది ఛాలెంజ్గా తీసుకొని నిర్వర్తించాలి.
- మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ , కామారెడ్డి టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బి. మహేష్ దత్ ఏక్కా ఐఏఎస్,జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు


మిగతా 5లో


# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి, హెల్మెట్ ధరించండి మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుంది : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మిగతా 4లో

# అక్రమ నిర్మాణం అనుమతుల రద్దుకు కాలయాపన చేస్తున్న డి.పి.ఓ




సంగారెడ్డి మేజర్ న్యూస్ : అక్రమ నిర్మాణం అనుమతులను రద్దు చెయ్యమని 30.12.2024 రోజు ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేశారు. దానికి సంబందించిన ప్రజావాణి రసీదు నంబర్. 2126. సంబంధిత విషయం కొరకు ఇంతకుముందే తుమ్మలపల్లి గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేసినట్లు తెలిసింది. జిల్లా పంచాయత్ రాజ్ అధికారికి దాదాపుగా పూర్తి విషయ అవగాహన ఉన్నట్టు సుస్పష్టంగా తెలుస్తుంది. అంతేకాకుండా సంబంధిత ప్రజావాణి దరఖాస్తులో సూచించిన 'సమస్య' పట్ల పూర్తి స్థాయి విచారణ జరిగినట్టు తెలుస్తుంది. ఈ విచారణలో భాగంగా సంబంధిత ధ్రువీకరణ పత్రాలు నిజనిర్ధారణ పూర్తి కాబడినవి. 'డైరెక్టరేట్ అఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి' స్వయంగా విచారించి వ్రాతపూర్వకంగా పూర్తి స్థాయి రిపోర్ట్ డిపిఓ కి సమర్పించారు. సంబంధిత సమాచారాన్ని క్షుణంగా పరిశీలించిన జహీరాబాద్ డి.ఎల్.పి.ఓ పూర్తి స్థాయి నివేదికను డి.పి.ఓ కి సమర్పించారు. అయినప్పటికీ, గత నెల రోజులుగా బాధితుడు నాలుగైదు సార్లు డి.పి.ఓ ను కలిసినట్టు సమాచారం. బాధితుడు కలిసిన ప్రతిసారి 'సమస్య నిజమే అని తేలిపోయింది, ఇంకా ఆలస్యం కాకుండా రెండు రోజులలో ఆర్డర్ చేస్తాను అంటూ డి.పి.ఓ బదులిస్తూనే.. రోజులు దాటవేస్తున్నడే తప్ప ఆర్డర్ చెయ్యడం లేదు అని బాధితుడు అసహనాన్ని, ఆవేదనను వ్యక్తం చేసాడు. అన్ని నిజమే ఐతే, అలసత్వం ఎందుకు? అనే బాధితుడి ప్రశ్నకు జవాబు చెప్పవలసిన బాధ్యత డిపిఓ అధికారిదే. ఈ పరిస్థితిని ఎలా సమర్థించు కుంటారో వేచిచూడాలి. అక్రమదారుడు నుండి 'అమ్యామ్యాలు ముట్టడమే' ఈ అలసత్వానికి ఒక ముఖ్య కారణమని, బాధితుడి నుండి 'అమ్యామ్యాలు ఆశిస్తుండడం' కూడా ఈ అలసత్వానికి రెండొవ ముఖ్య కారణమని తుమ్మలపల్లి గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. అన్ని నిజమే ఐతే, కాల యాపన ఎందుకు చేస్తున్నారో.? అలసత్వం ఎందుకు వహిస్తున్నారో.? వారి పై ఎవ్వరి ప్రభావం పనిచేస్తుందో.? మొదలగు ప్రశ్నలకు విధి నిర్వహణ ద్వారా కార్యరూపంలో జవాబు చెప్పవలసిన బాధ్యత డి.పి.ఓ కు ఎంతైనా వుంది.

# భర్తను హత్య చేసిన భార్య



పాపన్నపేట మేజర్ న్యూస్: అల్లుడితో కలిసి భర్తను ఓ భార్య హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని బాచారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య(45) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 15న పొలం వద్ద కింద పడగా కాలుకు, నడుముకు గాయమైంది.నడవలేని స్థితిలో ఉన్న అతను ఏ పని చేయలేడని ఆస్పత్రికి డబ్బులు ఖర్చు అవుతాయని భావించిన భార్య శివమ్మ, అల్లుడు రమేష్ లతో కలిసి ఆదివారం అర్ధరాత్రి సమయంలో టవల్ తో గొంతుకు ఉరి బిగించి ఉరి వేసి హత్య చేశారు.సహజంగా మరణించాడని బంధువులకు నమ్మబలికించారు.బంధువులు, గ్రామస్తులు ఇంటి వద్దకు వచ్చి అనుమానం వచ్చి ఆశయ్యా గొంతు వద్ద చూడగా కమిలిన గాయం కనిపించింది.అంత్యక్రియలు చేయకుండా అలాగే వారిని నిలదీయడంతో అసలు విషయం బయటపడింది.రాత్రి సమయంలో పోలీసులకు విషయం తెలుపడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు : సంగారెడ్డి డీఎస్పి సత్తయ్య గౌడ్

మునిపల్లి మేజర్ న్యూస్ : సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయద్దని, అసత్య ప్రచారాలు చేస్తే మాత్రం ఊరుకునేది లేదని సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ హెచ్చరించారు. ఈనెల 11న మండలంలోని అంతారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ కూతురు ఆలియా బేగంకు అదే గ్రామానికి చెందిన వీరా రెడ్డి , విజయ్ రెడ్డిలు కొట్టడంతో ఈనెల 16న ఆమె సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. ఈ విషయమై నిందితులపై కేశనమొచ్చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డి.ఎస్.పి మంగళవారం నాడు మునిపల్లి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సోషల్ మీడియాలో కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయంలో ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు




చేసే మాత్రం కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ వెంకటేష్, ఎస్ఐ రాజేష్ నాయక్, సిబ్బంది హనీఫ్ , పాండు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గ్రామ యువకులకు వాలీబాల్ కిట్ అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని శౌకత్ పల్లి గ్రామ యువకులకు గ్రామానికి చెందిన సురా రాములు మంగళవారం వాలీబాల్ కిట్టు ను అందజేశారు. గ్రామ యువకులకు ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఈ క్రీడా ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సూర్య నాయక్, నరేష్ నాయక్,శ్రీకాంత్ నాయక్, వికాస్ నాయక్, అరుణ్ నాయక్,అరవింద్ నాయక్, బొమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా..మారిన బేగంపేట రోడ్డు -రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికుల నిరసన



బెజ్జంకి,సూర్యన్యూస్: బీటీ రోడ్డు నిర్మాణానికి కంకర వేసి దాదాపు నేలలు గడుస్తున్నా..వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యారు.గత ప్రభుత్వంలో బీటీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించి కొంత మేరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.అసంపూర్తిగా మిగిలిన బీటి రోడ్డు నిర్మాణ పనులు శాసనసభ ఎన్నికల దృష్ట్యా నిలిచిపోయాయి.ప్రభుత్వం మారడంతో త్వరితగతిన పనులు పూర్తి చేసుకుని అందుబాటులోకి వస్తుందని ఊహించుకున్న వాహనదారులకు,ప్రయాణికులకు నిరాశే మిగిలింది.సంబంధిత కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిలిచిపోయిన బీటీ రోడ్డు నిర్మాణానికి కంకర వేసి..బీటీ వేయడం మర్చిపోయారు.దీంతో బేగంపేట రోడ్డు కంకర రాళ్లతో అధ్వానంగా మారి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడడంతో వాహనదారులు తమ రాకపోకలకు నరకయాతన అనుభవిస్తున్నారు.నెలలుగా నిలిచిపోయిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని మంగళవారం మండలంలోని బేగంపేట గ్రామ బస్టాండ్ అవరణం వద్ద పలువురు గ్రామ-స్తులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే,సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అసంపూర్తి బీటీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించాలని కోరారు.మాజీ సర్పంచులు సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి,నాయకులు శేఖర్ బాబు,లక్ష్మణ్,మల్లయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ

## నిర్మాణానికి స్థల పరిశీలన



పాపన్నపేట మేజర్ న్యూస్: మెదక్ జిల్లాలో స్కిల్ వలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు . మంగళ వారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో, రమాదేవి , ఇంచార్జ్ తాసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమి ని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలో తమ్మాయిపల్లి గ్రామంలో మరియు పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించి భూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్ సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఘనంగా నిర్వహించారు లంబడి ఐక్య వేదిక జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ వేడుకలు ఘనంగా జరిగాయి ముఖ్యఅతిథిగా హాజరైన మునిసిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి గజ్వేల్ ఇంజనీర్ డివిజన్ ఆఫీసర్ చంద్రం గడప దేవేందర్ పాల్గొన్నారు కార్యక్రమానికి మునిసిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు మున్సిపల్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు శోభాయాత్ర నిర్వహించారు ఇరిగేషన్ డిఈ చంద్రం నాయక్ మాట్లాడుతూ సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఒక బంజారా జాతికే కాకుండా యావత్ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ సేవాలాల్ మహారాజ్ ఎప్పుడు ప్రజల సంక్షేమ కోరుకున్నారని ఆయన మార్గంలో నడుచుకుంటామని తెలిపారు లంబాడి ఐక్యవేదిక మెదక్ జిల్లా అధ్యక్షులు జయపాల్ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేశ ఆర్థిక వ్యవస్థను స్వాతంత్రం రాకముందే ఊహించారని అలాగే దేశ రక్షణ కోసం ఎంతో కార్యక్రమాలు చేశారని ఒక బంజారా జాతికే కాకుండా దేశ ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పాటుపడాలని ఒక బంజారా జాతి మంచి మార్గంలో నడవాలని చెడుకు దూరం ఉండి అడవి నుండి వీడి పట్టణాలలో ఉండాలని చదువుల్లో రాణించాలని మంచి స్థాయికి బంజారా జాతి లేదుగాలని కోరేవారిని అలాగే ఆయన అడుగుజాడలో నేను నడుచుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కిషన్ నాయక్, మాజీ డిఆర్డిఏ ఆఫీసర్ కిషన్ లాల్ నాయక్ సర్వేర్ భాస్కర్ బిక్కు నాయక్ శ్రీనివాస్ నాయక్ సీనియర్ అకౌంటెంట్ తూప్రాన్ మునిసిపల్ నరేష్ నాయక్ వార్డ్ ఆఫీసర్ మున్సిపల్ లైన్ మాన్ భాస్కర్ మహేందర్ శ్రీధర్ నాయక్ రాజు స్వామి అనిల్ పరశురాం బీసీ సంక్షేమం జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున గౌడ్ నాగరాజు యాదవ్ జానకిరామ్ శివా నాయక్ తాండ మహిళలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్ వారికి భోజన ఖర్చులు దుస్తులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి**



మర్కూక్ మేజర్ న్యూస్: మండలం లోనిదామరకుంట గ్రామంలో గత పది రోజుల నుండి ట్రైనింగ్ అండర్ 16 కబడ్డీ ఆటలు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా మంగళవారం రోజు ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్ వారికి భోజన ఖర్చులను మరియు దుస్తులను పంపిణీ చేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ యాదవ్,మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నరసయ్య,పత్తిబాబు,ఉప సర్పంచ్ ఆంజనేయులు, కనకరాజు,సంతోష్,కోచ్ నరేందర్ తో కలిసి అందజేశారు.

## నాణ్యమైన విద్యను అందించేవి శిశు మందిరాలు

**:విద్యా భారతి అఖిల భారతీయ ప్రచార విభాగ్ : సుధాకర్ రెడ్డి**

రామాయంపేట మేజర్ న్యూస్: దేశానికి అవసరం పడే విద్యను విద్యార్థుల కోసం అందించేందుకు విద్యా భారతి, సరస్వతి శిశు మందిరాలు కృషి చేస్తున్నాయని విద్యా భారతి అఖిల భారతీయ ప్రచార ప్రసార విభాగ్ లింగం సుధాకర్ రెడ్డి అన్నారు. రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మంగళవారం పూర్వ విద్యార్థులు ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా భారతి అఖిల భారతీయ ప్రచార ప్రసార విభాగ్ లింగం సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 1981 నుండి 2002 వరకు సరస్వతీ శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థ దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం రోజు రోజుకు విద్యారంగం పట్ల విద్యార్థుల్లో శ్రద్ధ సన్న గిల్లుతుందని, విద్యా రంగం పట్ల ప్రభుత్వాలు దృష్టి సారించాలని ఆయన దేశంలో ఉన్న ఎన్నో పాఠశాల ల్లో విద్యార్థులకు అవసరమయ్యే కనీస సౌకర్యాలు కరువయ్యాయని, సౌకర్యాల కల్పన కోసం పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సరస్వతి శిశు మందిర్ ద్వారా తాము విద్య నేర్చుకొని ఎంతో ఉన్నత శిఖరాలకు చేరామని ,సరస్వతి శిశు మందిరం అందించిన విద్యను తమ పిల్లలకు కూడా అందించేందుకు కృషి చేస్తున్నామని పలువురు విద్యార్థులు తెలిపారు. సరస్వతి శిశు మందిర్ కు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా రామయంపేట పట్టణంలో నూతన భవన నిర్మాణానికి కృషి చేయడానికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు .విద్యా భారతి సహకారంతో నూతన విద్యాలయం ఏర్పాటు చేసేందుకు తమకు సహకరించాలని వారు కోరారు. సరస్వతి శిశు మందిర్ ద్వారా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా విద్యాభ్యాసం అందిస్తున్నామని పలువురు ఆచార్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎనిశెట్టి సంతోష్ గుప్తా దోమకొండ రాములు, కన్నాపురం కృష్ణ గౌడ్, పుట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, గంగం శ్రీనివాస్ కూర సురేష్ గుప్తా డిబిఆర్ సంతోష్ గుప్తా ఎనిశెట్టి రమేష్ గుప్తా రిలయన్స్ శ్రీకాంత్ గుప్తా





కందుకూరి శ్రీనివాస్ గుప్తా నవత్ కిరణ్ కుమార్, నవత్ నవీన్ మంజీరా జితేందర్ రెడ్డి శ్రీరామ్ మల్లారెడ్డి, పండరినాథ్ , చింతల శేఖర్ , రైస్ మిల్ శివ కుమార్, కూర మహేష్ గుప్తా తోట వెంకట్ గుప్తా రాజేందర్ గుప్తా గోరిశెట్టి రాజు , కంభంపాటి విప్లవ్, తోట గగన్ పూసల గణేష్ ప్రమోద్ కుమార్ రఘుపతి గౌడ్ బూరుగు మల్లేశం గుప్త చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సంగారెడ్డి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు తెలిపారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ రోడ్డులోని శ్రీ గణేష్ హెయిర్ స్టైల్ షాపులో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి, పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలకు సేవ చేసే విషయంలో కలిసొచ్చే ప్రతి ఒక్కరితో కలిసి ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి రజోల్ ప్రభు, కార్యదర్శి మురారి, కోశాధికారులు శేఖర్, స్వాగత్ ప్రభు, పెంటయ్య, నాయకులు చరణ్, రాము, దుర్గేష్, అశోక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయండి- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : బుధవారం రోజున ఉదయం 10 గంటలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మన ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో లిపిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లోలి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల మరియు పట్టభద్రుల సమావేశం కలదు అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కోఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి ( తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ ) వారితో పాటు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ తో పాటు ముఖ్య నాయకులందరూ వస్తున్నారు కావున గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పట్టభద్రులు మీడియా మిత్రులు అందరూ ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని మనవి చేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుకెందర్ రెడ్డి, నక్క రాములు, గుంటుకు శ్రీను, సమీర్,, , జంగం రమేష్ గౌడ్, దప్పు గణేష్, దయాల యాదగిరి, అండిపూర్ బాలా గౌడ్, శ్రావణ్, మహేష్, కొడకాండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్టాపన

### ప్రత్యేక పూజారుల ఆధ్వర్యంలో ఉత్సవాలు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పూరి జగన్నాథ ఆలయంలో దేవత విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు పండుగలా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడవరోజు గణపతి, మహాశివుడు, హనుమాన్, మా భీమల, మహాలక్ష్మి, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఒడిషా పూరి జగన్నాథ్ ఆలయ ప్రధాన పూజారులు విజయ్ ఫలక్ కుమార్, పవన్దాస్, వీర్ సింగ్ పాండా, జ్యోతి రంజన్, త్రిలేశం పాండా, అమర్ దాస్, సౌభాగ్య పండ, శ్రీనివాస్ పాండా అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజల్లో స్థానిక భక్తులే కాకుండా నగరానికి చెందిన పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూరి జగన్నాథుడిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. దీంతో బొల్లారంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలన్ రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రధాన పూజారులు, భక్తులు స్థానికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 20 నుంచి 25 వరకు ఈ బాహా సే ఇండియా పోటీలు ప్రారంభం

### పాల్గొనున్న 85 కళాశాల విద్యార్థులు




నర్సాపూర్ సూర్య మెజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు ఈ బహ సే ఇండియా పోటీలు జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సౌత్ ఇండియాలోనే రెండవసారి ఈ పోటీలను బి వి ఆర్ ఐ టి కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు దేశంలోని 85 కళాశాలలో నుంచి విద్యార్థులు హాజరై ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు కళాశాల ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దశరథ్, డాక్టర్ కే రాయుడు, డాక్టర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి, హెల్మెట్ ధరించండి
## మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుంది : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రోడ్డు భద్రతా నియమాలు పాటించండి, హెల్మెట్ ధరించండి ఇది మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు కలెక్టరేట్ కార్యాలయ వివిధ శాఖల ఉద్యోగులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రధాన గేట్ వద్ద కార్యాలయంలో వివిధ శాఖల్లో పని చేయుచు బైక్ కలిగిన ఉద్యోగులను హెల్మెట్ ధరించకుండా వచ్చిన వారిని హెల్మెట్ యొక్క ఉపయోగం ట్రాఫిక్ నిబంధనలపై వారికి డిఆర్ఓ భుజంగరావు ఆధ్వర్యంలో సంబంధిత





సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు, కలెక్టరేట్ ఉద్యోగులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పలు సూచన చేశారు ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యమని బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణించవద్దని మనకోసం మన కుటుంబం ఆధారపడి ఉందని మన ప్రాణానికి నష్టం జరిగితే కుటుంబం పెద్దదిక్కుని కోల్పోతుందని గుర్తుంచుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ బైక్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను ప్రజలలో చైతన్యం కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఏడుపాయల వన దుర్గ భవాని జాతర సందర్భంగా
## నూతన వెహికల్ పార్కింగ్ వేలం పాట కు ఆహ్వానం

మెదక్ మేజర్ న్యూస్: పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ పోతం శెట్టిపల్లి, మండలం కూల్చారం.ఏడుపాయల జాతర -2025 లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు నిదుల సమీకరణ కై పోతం శెట్టిపల్లి (న్ హ్ 765) వైపు నుండి జాతరకు వచ్చు వాహనముల నుండి పార్కింగ్ రుసుము వసూలు చేయు హక్కును బహిరంగ వేలము ద్వారా అప్పజెప్పుటకు . వేలంలో పాల్గొనుటకు తేదీ: 19.02.2025 ఉదయం 11.00 గంటల నుండి తేదీ:20.02.2025 సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు చేయవలెను. ఇట్టి దరఖాస్తు ఫారం రూ. 5000/- పంచాయతీ కార్యదర్శి పోతం శెట్టిపల్లి గారికి చెల్లించి పొందవలెను. బహిరంగ వేలం పాట తేదీ: 21.02.2025 నాడు ఉదయం 11.00 గంటలకు పోతం శిట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడును. వేలము పొందిన వారు వేలం పాట మొత్తంలోని సగం డబ్బులను వెంటనే చెల్లించవలెను. మిగిలిన సగం మొత్తాన్ని చెల్లించుటకు పంచాయతీ కార్యదర్శి సూచించు నిబంధనల మేరకు ఒప్పందం చేసుకొనవలసి ఉంటుంది. వేలం పొందిన వారు తేదీ:23.02.2025 నుండి 02.03.2025 వరకు ఎనిమిది (08) రోజులు మాత్రమే పార్కింగ్ రుసుము వసూలు చేసుకునే హక్కును కలిగి ఉంటారు. ఇతర వివరముల కోసం గ్రామ



పంచాయతీ కార్యాలయం పోతం శెట్టిపల్లి నందు పని వేళలో సంప్రదించగలరని తెలియజేస్తున్నాము. పంచాయతీ కార్యదర్శి పొతంశెట్టిపల్లి. కొల్చారం మండలం.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

సిద్ధిపేటరూరల్,మేజర్ న్యూస్: విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారారు. మంగళవారం మండల పరిధిలోని బుస్సాపూర్ జిల్లా ఉన్నత పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారిగా భవ్య శ్రీ ,మండల విద్యాశాఖ అధికారిగా సాయి స్మిత ,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులుగా చందు, అజిత్ కుమార్లు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు స్వయం అనుభవం క్రమశిక్షణ అలవాటు పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకట్ నర్సారెడ్డి, మంజులవాణి, నగేష్, వనజ, గోపాల్, శ్రీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: చేర్యాల ఎస్ ఐ నీరేష్



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం లోని చిట్యాల, దానంపల్లి గ్రామాలను ఎస్ఐ నిరేష్ సందర్శించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

# శ్రీవారి కల్యాణంలో పాల్గొన్న
## మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్'లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో రెండో రోజు మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ...సమస్త ప్రజానీకం సుఖ:సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పెంటారెడ్డి, స్థానిక నాయకులు భాస్కర్ రెడ్డి, చక్రపాణి, జయ్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప బస్తీలో పర్యటించిన కమిషనర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తిలో మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. బస్తీలో నెలకొన్న పలు సమస్యలను వార్డు ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి సంపూర్ణంగా కృషి చేస్తానని కమిషనర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, మాజి వార్డ్ మెంబర్ శారద, తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ ఎన్నికల కంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకం

● ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు, అభ్యర్థులు ఉన్నత విద్యావంతులు. ● అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు నిబంధనలపై అవగాహన కలిగి ఉంటారు. ● ఎన్నికల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి. ● ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. ● ఎమ్మెల్సీ ఎన్నికలను అధికారులు సిబ్బంది ఛాలెంజ్గా తీసుకొని నిర్వర్తించాలి. ● మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ , కామారెడ్డి టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బి. మహేష్ దత్ ఏక్కా, ఐఏఎస్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎన్నికలకు ఎంతో తేడా ఉంటుందని నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ కామారెడ్డి జిల్లాల టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ మహేష్ దత్ ఏక్కా, ఐఏఎస్. అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు,ఏ ఆర్ ఓ అధికారులతో ఎన్నికల విధులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు తారా డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని , అంబేద్కర్ స్టేడియంలోని డిఆర్సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు తో కలిసి పరిశీలించారు. సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేకత ఉంటుందన్నారు ప్రతిసారి జరుగుతున్న ఎన్నికల్లో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఎస్ పి టి,



ఎస్ ఎస్ టి, ఎస్ ఓ టి,ఎన్సిసి టీం ల ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, సర్వే లైన్స్ టీమ్ ఏర్పాటు పనితీరు వివరాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు



హాజరు కాని ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు అందజేసి సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల కు సంబంధించి మొదటి, రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని , మూడవ రాండమైజేషన్ కూడా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు అభ్యర్థులు ఉన్నత విద్యావంతులని ఎన్నికల విధులను సాధారణ ఎన్నికల్లో కాకుండా ఇప్పుడు లేదు జాగ్రత్త వ్యవహరించాలని ఎన్నికల నిర్వహణను చాలెంజింగ్ గా తీసుకొని పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , అదనపు ఎస్పీ సంజీవ్ రావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లాలోని నోడల్ అధికారులు, ఆర్ ఓలు , తహసీల్దార్ లు, ఎన్నికల విభాగ అధికారులు, సంబంబధిత అధికారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



కోహెడ మేజర్ న్యూస్:విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదవడం అలవాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. మంగళవారం మండలంలోని కస్తూర్బా బాలికల వసతి గృహమును సందర్శించి పరిశుభ్రత, టాయిలెట్స్ నిర్వాహణ, వంట సామాగ్రి నిలువ, తరగతి గదుల నిర్వాహణ, భోజన వసతుల ఏర్పాటు, విద్యార్థుల ఆరోగ్యం, నీటి సరఫరా, వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంటు నిర్వాహణ, తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని హెల్త్ డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. పదోతరగతి విద్యార్థులు పది జీపీఏ సాధించే దిశగా విద్యనభ్యసించాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు ఫార్మెటీవ్, సమ్మెటీవ్, ప్రాక్టిస్ చేస్తూ మంచి మార్కులు సాధించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులను మౌళిక వసతుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం తంగళ్ళపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్, తహాశీల్దార్ సురేఖ, వైద్యాధికారిణి నిమ్రా, మండల విద్యాధికారి పద్మయ్య, ఇంఛార్జీ ఎంపీవో శోభ, సీడీపీవో జయమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత, పంచాయితీ కార్యదర్శి రమేష్, సీఆర్పీ రాజేశం, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చెయ్యాలి :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం పాపన్న పేట మండలం లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముం దుగా పాపన్న పేట మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో, రమాదేవి , ఇంచార్జ్ తాసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమి ని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలో తమ్మాయిపల్లి గ్రామంలో మరియు పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించిభూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్ సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పూరి జగన్నాథుడిని దర్శించుకున్న

### మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ వైయస్సార్ కాలనీలోని పూరి జగన్నాథ్ ఆలయంలో మహా యజ్ఞోత్సవం-పార్శ్వ మందిరాల ప్రతిష్ఠోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో కలిసి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి జగన్నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజారుల నుంచి వారు ఆశీర్వచనాలు పొందారు. దేవతామూర్తుల ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషనియమని అన్నారు. ఈ సందర్భంగా నాయకులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. స్థానిక భక్తులే కాకుండా నగరానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పూరి జగన్నాథుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చక్రపాణి, లక్కన్, ధర్మేందేర్ యాదవ్, ఉమాకాంత్, సునీల్ సింగ్, తివారీ, బసంత్పెర, జితేందేర్ యాదవ్, సునీల్ సింగ్, అశ్వక్ యాదవ్, పద్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్

### అక్రమ నీటి తరలింపు పై అధికారుల చర్యలు



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని కూటిగల్ గ్రామంలోని నల్ల చెరువులో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు రెండు కిలోమీటర్ల దూరం నీటిని తరలిస్తున్నారని ఇటీవల సూర్య దినపత్రికలో ప్రచురితం కావడంతో ఈరోజు మంగళవారం రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు నల్లచెరువు ను సందర్శించారు. చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మోటార్ పంపులు వేసి నీటిని తరలిస్తున్నట్లు వెలువడడంతో విద్యుత్ అధికారులను రప్పించి మోటార్ పంపులను వాటి విద్యుత్ కనెక్షన్ తొలగించి మోటార్ పంపులను స్టార్టర్లను స్వాధీనం చేసుకున్నారు. సందర్భంగా రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మోటార్ పంప్లను వేసి నీటిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. గ్రామాలలోని చెరువులలో చట్టం విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవి ఇరిగేషన్ అధికారులు సిబ్బంది విద్యుత్ అధికారులు సిబ్బంది ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్

### కుంటచెరువులు అక్రమంగా కబ్జాలు చేస్తే చట్టపరమైన తీసుకుంటాం : తాహసిల్దార్ సుజాత



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: బోర గుండు కుంట చెరువు కనుమరుగు,సూర్య దినపత్రిక ప్రచురించిన కథనంపై కుకునూరుపల్లి తాహసిల్దార్ సుజాత స్పందించి మంగళవారం ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ రెడ్డితో కలిసి బోర గుండు కుంటచెరువు వద్దకు వెళ్లి ఆక్రమణకు గురైన శికం భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సర్వే నంబర్ 133 విస్తీర్ణం గల 1:27 గంటల భూమిని మూడు రోజుల్లా సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తాం,ఎవరైనా ప్రభుత్వ భూములు కుంటచెరువులు అక్రమంగా కబ్జాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ సుజాత పేర్కొన్నారు.

## దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ : డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ మేజర్ న్యూస్ : మహాత్మాగాంధీ, అంబేద్కర్ల కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుక, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక, అది హిందూ ఉద్యమ నిర్మాత, విద్యాప్రదాత, దీనజన బాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయం మన మాదరి వేంకట భాగ్యరెడ్డి వర్మ గారి 86 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు గజ్వేల్ అంబేడ్కర్ భవన్ లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అధ్వర్యంలో అయన ప్రతిమకు పూలతో ఘనంగా నివాళ్ళులర్పించి అయన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి,వేణు మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ 1888 మే 22న దళిత నిరుపేద కుటుంబంలో పుట్టిన భాగ్యరెడ్డి వర్మకు తల్లిదండ్రులు పెట్టిన పేరు మాదరి వేంకట భాగయ్య. అయితే దళితులు ఈ దేశ మూలవాసులని, వారే మొదటి పాలకుడు అనే అర్థాన్ని సూచించేందుకే రెడ్డి పదాన్ని వారి కులగురువైన భాగయ్యకు రెడ్డి పదాన్ని చేర్చి 'భాగ్యరెడ్డి గా మార్చారు. తదనంతర కాలంలో హిందూ సమాజానికి భాగ్యరెడ్డివర్మ చేసిన సేవకు ఆర్య సమాజం ఆయనకు వర్మ అనే బిరుదును ప్రదానం చేసింది. భాగ్యరెడ్డి ప్రాథమిక విద్య చదువుతున్న సమయంలో తండ్రి మరణించడంతో ఒక బారిష్టర్ దగ్గర ఇంట్లో పనికి చేరాడు. అక్కడి న్యాయవాది సహకారంతో చదవడం, రాయడం నేర్చుకున్నారు. ఆ న్యాయవాదిని కలవడానికి వచ్చిన ప్రముఖులతో మాట్లాడుతూ ఈయన ఎన్నో కొత్త విషయాలు నేర్చుకునేవాడు. ఆ ఇంటికి వచ్చిన అన్ని పత్రికలను చదివేవాడు. ఈ క్రమంలో ఆయనకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపకుల్లో ఒకరైన రావిచెట్టు రంగారావుతో పరిచయం కలిగింది. ఆయన ప్రోత్సాహంతో వర్మ ఎన్నో పుస్తకాలు చదివి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడంతో పాటు ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలు నేర్చుకున్నాడు. ఆయనపై బ్రహ్మసమాజంతో పాటు బుద్ధిజం ప్రభావం కూడా ఉండేది అందుకే ఆయన కుమారుడికి గౌతమ్ పేరు పెట్టారు. తరువాత కొంతకాలం ఒక ఎలక్ట్రికల్ కంపెనీలో, ఆ తరువాత నిజాం ప్రభుత్వ విద్యుత్ శాఖ ఉద్యోగంలో చేరాడు.

స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో లండన్లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి నిమ్నజాతి తరపున ప్రతినిధిగా అంబేద్కర్ పేరును సూచించినవాడు. అలాగే ఆది హిందువులు తమ గొడవలు, సమస్యలు తామే పరిష్కరించుకునే విధంగా మొహల్లా (బస్తీ) పంచాయితీలను నడిపేవాడు. అవి ఎన్నో వివాదాలను పరిష్కరించాయి. ఆయన కృషి ఫలితంగానే నాటి నిజాం ప్రభుత్వం 1931లో హైదరాబాదు సంస్థానంలో చేపట్టిన జనాభా లెక్కల్లో 'అంటరాని' వర్గాల వారిని ఆది హిందువులుగా నమోదు చేసింది. భాగ్యరెడ్డివర్మ ఆంధ్ర మహాసభ, ఆది హిందూ మహాసభ, అఖిల భారత 'అంటరాని' వర్గాల సభ వంటి సంస్థలు జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక సభలలో పాల్గొని తన జీవిత కాలంలో సుమారు 3,348 ఉపన్యాసాలు ఇచ్చాడు. దళిత జనోద్ధరణకై, వారి హక్కుల సాధనకై, హిందూ సమాజ పరిరక్షణకై జీవిత చరమాంకం వరకు పోరాడి ఎందరికో మార్గదర్శకుడుగా నిలిచిన మన భాగ్యనగరపు భాగ్య రత్నం భాగ్యరెడ్డివర్మ క్షయ వ్యాధితో 1939 ఫిబ్రవరి 18న మరణించాడన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నియోజకవర్గ నాయకులు మాసన్ పల్లి మైసయ్య,శ్రావణ్,లింగం,శేఖర్,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్ తండ గ్రామాన్ని సందర్శించిన ఎస్సై



మద్దూరు/మేజర్ న్యూస్: మండలంలోని రెడ్యానాయక్ తండ గ్రామాన్ని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తమ సిబ్బందితో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలందరూ కలిసిమెలిసిగా ఉండాలని ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఎన్నికలు ఫస్ట్ ఉంటాయి పోతుంటాయి కానీ వాటిని అడ్డుపెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలి అన్నారు. గ్రామాలలో ప్రజలు ఎవరు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని గ్రామ పరిసర ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించచన పేకాట జూదం లాంటి వాటికి పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ మహాపడిపూజ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మంగళవారం శివ మహాపడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భవాని శివస్వామి అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామి వారికి గురుస్వాములు భాస్కర్, సంగమేశ్వర్ తదితరులు ప్రత్యేక అభిషేకాలు, పుష్పాభిషేకం, మెట్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు పాడిన భజనలు, కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి శివస్వాములు హాజరయ్యారు.

## వేల్పుల దేవయ్య జీవితం కమ్యూనిస్టులకు ఆదర్శం : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి



మద్దూర్/మేజర్ న్యూస్: కామ్రేడ్ వేల్పుల దేవయ్య జీవిత కమ్యూనిస్టులకు ఆదర్శమని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో వేల్పుల దేవయ్య 9వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవయ్య తన చిన్నతనం నుండి అనేక కష్టాలను బాధలను అనుభవించి పొట్ట చేత పట్టుకొని సికింద్రాబాద్ లోని అడ్డగుట్ట ప్రాంతానికి వెళ్లి కూలీనాలీ చేసుకుంటూ జీవనం కొనసాగించేవారని అన్నారు. తనలాగా గూడు నీడ లేక అనేకమంది నిరాశ్రయులుగా ఉన్న వారిని చూసి సిపిఎం ఎర్రజెండా నాయకత్వంలో ప్రజలు పడుతున్న బాధలను చూసి అడ్డగుట్ట ప్రాంతంలో పేద ప్రజలతో గుడిసెలు వేయించి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన వ్యక్తి వేల్పుల దేవయ్య అని కొనియాడారు. పేద ప్రజలకు ప్రభుత్వాల మెడలు మంచి పక్కా ఇండ్లు ఇప్పించిన వ్యక్తి దేవయ్య అని తెలిపారు. అంతేకాకుండా సిపిఎం నిర్వహించే అనేక ప్రజా ఉద్యమాల పోరాటాలలో చురుకైన వ్యక్తిగా తన బాధ్యతను నిర్వహించే క్రమశిక్షణ కలిగిన నాయకుడు అని అన్నారు. తాను చివరి వరకు ఎర్ర జెండా బిడ్డగా నీతి నిజాయితీగా ప్రజల కోసం పార్టీ కోసం జీవించి సిపిఎం పార్టీ కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాంటి వ్యక్తి జీవితాన్ని సిపిఎం కార్యకర్తలు ఆదర్శంగా తీసుకొని తన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కామ్రేడ్ గూళ్ల భీమయ్య, సిద్ధులు, కనకయ్య, వారి కుటుంబ సభ్యులు వేల్పుల లలిత, వేల్పుల ప్రభాకర్, వేల్పుల సుధాకర్, స్వర్ణలత, జ్యోతి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పల్లిలో నీటి ఎద్దడి




మునిపల్లి మేజర్ న్యూస్: 02మండల పరిధిలోని ఖమ్మం పల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి నెలకొన్నది. గత ఏడాది నుంచి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని , నీటి విషయమై పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. : చీలపల్లి లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మునిపల్లి మేజర్ న్యూస్ :03 మండలంలోని చీలపల్లి గ్రామానికి చెందిన దివంగత న్యాలకంటి పరమయ్య జ్ఞాపకార్థకంగా ఆయన కుమారుడు న్యాలకంటి వీరన్న పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను రాయకోడు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడల్లో గెల్పోవటంలో సమానంగా పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివశంకర్, యాదయ్య, సురేష్ యాదవ్, బీరప్ప, అప్సర్, ప్రభాకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట నర్సాపూర్ చెరువు గోస తీరేదెన్నడో

**- చెరువు కట్టపై నుండి పోలేని పరిస్థితి**

**- ఇక నర్సాపూర్ చెరువు పరిస్థితి?**

**సిద్దిపేటలో అక్రమ జంతు వధ ?**



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని ప్రజలు తమ ఇళ్లలోని తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి స్థానిక మున్సిపల్ నుండి చెత్త సేకరించే వాహనం ప్రజల ఇంటికి వచ్చినప్పుడు ఆ చెత్త బండికి చెత్త ఇచ్చేలా అన్ని రకాల ఏర్పాట్లు,అవగాహన కార్యక్రమాలు చేశారు సంబంధిత మున్సిపల్ పాలకవర్గం,అధికారులు,సిబ్బంది.ఒకవేళ ఎవరైనా తమ తమ ఇంటిలో వెలువడిన చెత్తను చెత్త బండికి ఇవ్వకుండా రోడ్డుమీద గాని బహిరంగ ప్రదేశాల్లో గాని చెత్త వేస్తే సంభందిత మున్సిపల్ అధికారులు ఆ చెత్త వేసిన వారి ఇంటికి వెళ్లి అదే వ్యక్తుల చేత ఆ చెత్తను తీయించిన రోజులు గాని రోడ్డు మీద చెత్త వేసిన వారి ఇంటికి అదే చెత్తను తీసుకువెళ్లి వాళ్ళ ఇంటి ముందు చెత్త వేసిన రోజులు ఎన్నో ఉన్నాయి.అంతే కాకుండా జరిమానా కూడా విధించారు.అటువంటి సిద్దిపేట పట్టణంలోని స్థానిక నర్సాపూర్ చెరువు పరిసర ప్రాంతాల్లో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.జంతు కబేళాలో జంతు వధ తర్వాత మిగిలిన జంతు వ్యర్థాలు నర్సాపూర్ చెరువు కట్ట మీద,కట్టకు ఇరువైపులా,బహిరంగ ప్రదేశాల్లో వేయటం వల్ల దుర్గంధంతో అటుపక్క వెళ్లలేని పరిస్థితి కనబడుతుంది.ఒకప్పుడు తాము ఇదే చెరువులో నీరు తాగే వాళ్ళమని ఇదే చెరువులో ఈత కొట్టి సరదాగా గడిపిన రోజులున్నాయని అటువంటి చెరువును పాలకులు,అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానిక ప్రజలు,మార్నింగ్ వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.చెరువు పరిసర ప్రాంతాల్లో నివసించే వారిలో కొంతమంది తమ తమ ఇండ్లలోనే అక్రమంగా జంతువు వధ చేసి ఆయా జంతువుల మాంస విక్రయాలు చేస్తున్నారని ఆ జంతు వ్యర్థాలను తీసుకొచ్చి చెరువు కట్ట మీద,కట్టకు ఇరువైపులా పారేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు స్థానిక యువత.దీనితో చెరువు కట్ట మీద ఉదయం,సాయంత్రం,వాకింగ్ కు వచ్చే వారికే కాకుండా వివిధ పనుల నిమిత్తం కట్టపై నుంచి బైపాస్ కు వెళ్లే వాహనదారులు,గౌడన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అస్వస్థతకు గురవుతున్నారు.కావున ఈ నర్సాపూర్ చెరువు కట్టమీద గాని చుట్టు పరిసర ప్రాంతాల్లో గాని ఎటువంటి జంతు వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని చెరువు కట్టమీద పెట్టిన చెత్త కుండీని సైతం తొలగించి కేవలం తడి చెత్త,పొడి చెత్త,హానికర చెత్త కోసం పెట్టిన ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు మాత్రమే చెరువు కట్టమీద కనిపించేలా అవి కూడా పాడైపోయినవి తీసేసి కొత్తవి ఏర్పాటు చేసేలా సంభందిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న పట్టణ ప్రజలు.చెరువు కూడా పూర్తిగా గుర్రపు డెక్కతో నిండిపోయింది.లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చెరువు కట్ట సుందరీకరణ పనులు చేసిన పాలకులు నిర్వహణ మాత్రం గాలికి వదిలేశారని ఇకనైనా ప్రజల ఆరోగ్యాన్ని,పన్నుల రూపంలో ప్రజల వద్ద వసూలు చేసిన ధనాన్ని దృష్టిలో పెట్టుకొని పరిపాలన కొనసాగించాలని పాలకులను కోరుతున్న ప్రజలు.

## కొప్పోల్ జాతర ఏర్పాట్లపై సమీక్ష

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్: మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ గ్రేసీబాయి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 25 నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 28 వరకు నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, శాఖ అధికారులు, గామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, అన్నదానం కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందిస్తూ రాత్రి వేళలో సైతం పోలీసు బంధోబస్తు నిర్వహించాలన్నారు. మధ్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి బధ్రతల పరిరక్షణ కోసం ఆలయ కమిటీతో పాటు పరిసర గ్రామాల ప్రజలుసహకరించాలన్నారు. బండ్ల ఊరేగింపు సమయంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్ల బండ్లను వరుస క్రమంలో పంపాలన్నారు.దగుండంలో క్లోరినేషనను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. బండ్లు తిరుగు సమయంలో అందుబాటులో ఉన్న



గ్రామ సేవకులు, పంచాయతీ కార్యదర్శులు నియమించి శాంతి బధ్రతలు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది శాంతిబధ్రతలు పరిశీలిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, వైద్యాధికారి శరీపొద్దిన్, వికాస్, ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్రెడ్డి, పరమేశ్వర్రెడ్డి, సీతారామరావు, కందుకూరి రవిందర్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, శంకర్ గౌడ్, ప్రభులు సార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాలికి వదిలేసిన గ్యాస్ సబ్సిడీ




కొల్చారం మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు పథకాల గారంటీతో ప్రభుత్వంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా పథకాలను ముందుకు తీసుకెళ్తుంది కానీ ఎల్పిజి సబ్సిడీ గురించి గాలికి వదిలేసింది ఎల్పిజి గ్యాస్ బుకింగ్ చేసుకున్న తర్వాత అకౌంట్ లోకి 40 రూపాయలు మాత్రమే సబ్సిడీ అమౌంట్ పడుతుంది. 500 కి గ్యాస్ బండ అని చెప్పి సబ్సిడీ పథకానికి న్యాయం చేయలేకపోతోంది ఎల్పీజీ గ్యాస్ సబ్సిడీ పట్ల తక్షణమే చర్యలు తీసుకుని ఐదు వందల రూపాయలకే గ్యాస్ బండ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్యాస్ బుకింగ్ చేసుకోవాలంటే నిరుపేదలు గ్యాస్ బండ భారాన్ని భరించలేకపోతున్నారు కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి చాలా రోజులు అవుతున్న పథకాలకు న్యాయం చేయలేకపోతున్నారు.

## బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే గ్రాడ్యుయేట్, టీచర్ సమస్యల పరిష్కారం

### బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ఈనెల 27 తేదీన జరుగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమరయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.. మంగళవారంపెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు.. . ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ డిగ్రీలు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కావాలంటే అంజిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.. ఉపాధ్యాయుల సమస్యల్లో ఉన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగడాల కృష్ణ. మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ .. బిజెపి నాయకులు రాజమళ్ళ సాయిలు . సాయి భూషణం భూమేశ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా

### నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు

**- ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు స్వీట్లు పండ్లు చారు.**
**- మండల కేంద్ర ఆవరణలో చెట్లు నాటి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.**



కొల్చారం మేజర్ న్యూస్: ఎన్నో సంవత్సరాల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ ఆశలను నెరవేర్చిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని కస్తూరిబా గురుకుల పాఠశాలలో స్వీట్స్ పండ్లను పంచి కెసిఆర్ గొప్పతనాన్ని వివరించారు కార్యకర్తలు సీనియర్ నాయకులు జై కేసీఆర్ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు తర్వాత కొల్చారం బస్ స్టాప్ ఆవరణలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా అక్కడున్న వారికి అరటిపండు పంపిణీ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలంలోని అన్ని నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గౌరీ శంకర్ మండల యువత విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు మండల సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ మాజీ తాజా సర్పంచ్ కుల్చారం రాజా గౌడ్, చెన్నయ్య జడ్పిటిసి సంతోష్ మేఘమాల ఎంపీపీ మంజుల కాశీనాథ్ అరిగేరమేష్ గ్యాస్ కృష్ణ అంజనీపుత్ర కృష్ణ చిన్న రాములు చెట్లకు నీళ్లు పోసి కేసిఆర్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## చత్రపతి యువసేన యూత్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంత బుధవారం 19 సందర్భంగా కొల్చారం లోని చత్రపతి యువసేన యూత్ ఆధ్వర్యంలో కొల్చారం జడ్.పి.హెచ్.ఎస్ ప్రాథమిక ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు కబడ్డీ రన్నింగ్ మ్యూజికల్ చైర్ కోకో వివిధ క్రీడలు నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చత్రపతి మహారాజ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు బహుమానం ప్రధానం చేస్తారు భారతదేశాన్ని పాలించిన అత్యంత ధైర్యవంతుడు మరియు ప్రగతిశీల పాలకులలో ఒకరైన ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని జరుపుకుంటారు. మరాఠా రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ ఒక సహజ నాయకుడు మరియు గొప్ప యోధుడు. ఈ సంవత్సరం మరాఠా రాజు 395వ జయంతిని జరుపుకుంటారు. శివాజీ జయంతి అని కూడా పిలువబడే ఈ రోజును మహారాష్ట్రలో మరియు భారతదేశంలోని వివిధ మరాఠా మాట్లాడే సమాజాలలో ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. కొల్చార లోని చత్రపతి యువసేన ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు క్రీడలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు క్రీడలో ప్రతి ఒక్క విద్యార్థి కి ఎంతో మేలు చేశాయని ఆరోగ్యాన్ని కాపాడుతూ పిల్లలను చురుగ్గా చలాకిగా ఉండే విధంగా చేస్తుందని దీని దృష్టిలో ఉంచుకొని



శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చత్రపతి యువసేన అధ్యక్షుడు పలాట దీక్షిత్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెట్టరి సాయికుమార్ చింతల మల్లేశం తిమ్మన్న గారి సాకేత్ శ్రీకాంత్ ముత్యం అఖిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శ



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల ఉప్పలవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకొని తాజా మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి,మృతురాలు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు 6000 రూ. 50 కిలోల బియ్యం అందజేశారు. వారి వెంట పోచయ్య,రాజు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవ అహ్వానం

కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో 19బి02బి2025 బుధవారం, రోజున శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క నూతన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జరుగును. కావున కొల్చారం మండల ప్రజలు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కుల, మత ప్రాంత భేదాభిప్రాయం లేకుండా పార్టీలకు అతీతంగా ఈ మహోన్నత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాంవిగ్రహ దాత మరియు ప్రారంభకులునాయిని సునీతా వెంకట్ గౌడ్ (గజిని) మాజీ సర్పంచ్ అప్పాజీపల్లిసమయంమధ్యాహ్నం 03:00 గంటలకు ఊరేగింపు 05:00 గంటలకు విగ్రహా ఆవిష్కరణస్థలం అప్పాజీపల్లి బస్ స్టాప్ ఆవరణలో చత్రపతి



శివాజీ అసోసియేషన్, మరియు గ్రామ ప్రజలు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష

- వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మందికి జరిమాన
- ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష : గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 21, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి 15,వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడిన వారి వివరాలు అమర్ జిత్ తండ్రి శిటల్, రాష్ట్రం ఉత్తరప్రదేశ్, ప్రస్తుత నివాసం గజ్వేల్ పట్టణం. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్




నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎల్ఓసి చెక్కును బాధితుడికి అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన వాసర రాజు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎల్ఓసి 50,000రూ చెక్కును ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశానుసారం మంగళవారం బాధితుడికి అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట సంగేపు దుర్గారెడ్డి పి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యురాలికి పూజ కలశం బహుకరణ



జిన్నారం మేజర్ న్యూస్:మెదక్ జిల్లా జలీల్ పూర్ మహంకాళి ఆలయంలో ప్రత్యేకంగా పూజించిన కళాశాన్ని ఆలయ అర్చకులు మంగళవారం బొల్లారం కు చెందిన మాజీ వార్డు సభ్యురాలు శారదకు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే కలశాన్ని పొందినట్లు సంతోషం వ్యక్తం చేశారు. కలశాన్ని బహుకరించిన ఆలయ అర్చకుడిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## పన్నులను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి

- తీసుకొని యెడల అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు
- మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య

గజ్వేల్ మేజర్ న్యూస్ : ఈ ఆర్థిక సం 2024-25 యొక్క ఇంటి పన్ను, నల్లా



బిల్లు, ట్రేడ్ లైసెన్స్ సంబందించిన పన్నుల పై కార్యాలయ వార్డ్ ఆఫీసర్లతో, బిల్ కలెక్టర్లతో కమీషనర్ గోల్కొండ నర్సయ్య రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఇంటి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ పన్నులను వసూలు చేయాలని తెలియజేసారు. అదేవిధముగా ఇంటి నెంబర్ లేని గృహాలు, వాణిజ్య సముదాయాలకు ఇదివరకే ఇంటి నెంబర్ తీసుకోవాలని కమీషనర్ తెలియజేయడం జరిగింది. మంగళవారం నుండి వారం రోజులలోపు తీసుకొని యెడల అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీస్కొబడునని తెలియజేసారు. కమీషనర్ మాట్లాడుతూ ఇంటి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ పన్నులను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్ ఐ, వార్డ్ ఆఫీసుర్లు, బిల్ కలెక్టర్లు ఇంకా కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ప్రయాగ్ రాజ్ కుంభమేళా, అయోధ్య, కాశి తీర్థయాత్ర ప్రయాణం

**రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్, పీపాడ్ పల్లి తాజా మాజీ సర్పంచ్. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో**

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ 12 యేండ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా వైభవం అత్యదుమిక పరంపరకు ప్రముఖ్యత కలిగిన మహాసమారోహం. హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రదేశాలు కుంభమేళా జరిగే పవిత్ర క్షేత్రలుగా స్థిరపడ్డాయి. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మోక్షన్ని ప్రసాదిస్తుందని విశ్వాసం. పుణ్యక్షేత్రనికి బయలుదేరిన వారిలో, బీఆర్ఎస్ యువనాయకుడు, దాడువై పవన్ కుమార్, తాజా మాజీ సర్పంచ్. అనిల్ కుమార్. సంగమేశ్వర్. మల్లికార్జున్, వారితో పాటు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీలో దూకుడుగా ఆస్తి పన్ను వసూళ్ళు




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియ జోరుగా సాగుతోంది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పలు పారిశ్రామికవేత్తలు కమిషనర్ ను కలిసి ఆస్తి పన్నులు చెల్లించారు. ఆగ్రోటెక్స్ కోటింగ్ ప్రాడక్ట్స్ లిమిటెడ్ యజమాని రాజు 1,47,751 రూపాయలు, సన్ భీమ్ స్పెషాలిటీ యజమాని వై.శ్రీధర్ 2,15,300 రూపాయలు, ప్రముఖ విద్యాసంస్థల అధినేత కొత్వాల్ సంజీవరెడ్డి 1,11,253 రూపాయల ప్రాపర్టీ టాక్స్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డికి చెక్కుల రూపంలో అందజేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి టాక్స్ వసూలు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. గృహ యజమానులు పారిశ్రామికవేత్తలు గడువులోగా టాక్స్ చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్ స్వామీ, ఆర్వో నర్సింలు, బిల్ కలెక్టర్ మెహబూబా అలీ, పారిశ్రామిక ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ చౌరస్తాలో రోడ్డు సుందరీకరణకు సర్వే



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : రాయికోడ్ చౌరస్తాలో రోడ్డు సుందరీకరణకు మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు సర్వే నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు రాయికోడ్ చౌరస్తాలో 500 మీటర్ల డివైడర్ ఏర్పాటుతో సిసి రోడ్డు పనులు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు 1.7 కోట్లు మంజూరైనట్టు డి ఈ తెలిపారు. ఈ మేరకు సర్వే నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ, నర్సింహులు మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,మాజీ సర్పంచ్ సతీష్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్, నాయకులు హన్మ గౌడ్ ఖాజా పటేల్, కాశినాత్ రావు పాటిల్ మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



NSUI
NATIONAL STUDENTS' UNION OF INDIA
Telangana State Unit

Shri Mallikarjun Kharge ji AICC President, Shri Kanhaiya Kumar ji National Incharge, Shri Varun Choudhary ji National President, Shri Prateek Singh ji & Shri Mohammed Fahad ji State Incharges

Shri YADAVALLI VENKATASWAMY
Telanaga State President,
Mob - 9866232381, 6795799999

Date: 17-02-2025

The following NSUI leaders have been appointed as the Campaign Co-ordinators for the below respective districts and Assembly constituencies in the ongoing Graduate MLC elections in Adilabad, Medak, Karimnagar and Nizamabad.

Assembly Campaign Co-ordinators for Graduate MLC elections

| District Name | Assembly Constituency Name | Campaign Co-ordinator Name |
|---|---|---|
| Medak District (Combined) | Narsapur | Mamdeep |
| | Medak | Mahesh Reddy |
| | Dubbak | Md. Ryashad |
| | Gajwel | Rachakonda Prashanth |
| | Siddipet | Md. Azmath |
| | Zaheerabad | Vishnu Vardhan Reddy |
| | Patancheru | Mahesh Reddy |
| | Sangareddy | Mohan Sai Varma |
| | Narayankhed | Srinivas Reddy |
| | Andole | Harish |

Mohmeed Fahad, State Incharge
Prateek Singh, State Incharge
Yadavalli Venkataswamy, State President

Address: NSUI State Office, 1st Floor, Gandhi Bhavan, Nampally, Hyderabad, Telangana.

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : మెదక్ అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నా,ఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జిగా జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని నియమించిన ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవల్లి వెంకటస్వామి అన్న కి నా,ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డి కి ఎన్ఎస్యుఐ రాష్ట్ర ఇన్చార్జిలు మహమ్మద్ పహాద్ ప్రతీక్ సింగ్ కు నాపై నమ్మకంతో నారాయణఖేడ్ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో గ్రామానికి చెందిన మంగలి మణెమ్మ,కు 14వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి, చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కుక్కుదుఅనిల్, కాస నర్సింలు, శంకర్,తదితరులు పాల్గొన్నారు.